ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.04.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ ఆకాంక్షలకు అనుగుణంగా, సమర్ధవంతమైన, పౌర కేంద్రీకృత పాలన అవసరమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

2. విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు వినియోగదారులందరికీ తప్పనిసరి కాదని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ స్పష్టం చేశారు.

3. ఇరాన్ తో యుద్దాన్ని అతి త్వరలోనే ముగిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.

4. హనుమాన్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి, లోక్‌సభ స్పీకర్, కేంద్ర హోంమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**PM-KARMYOGI**

దేశ ఆకాంక్షలకు అనుగుణంగా, సమర్ధవంతమైన, పౌర కేంద్రీకృత పాలన అవసరమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. ఈరోజు జరిగిన 'కర్మయోగి సాధన సప్తాహం 2026'ను ఉద్దేశించి ప్రధానమంత్రి వీడియో సందేశం ఇచ్చారు. నేటి ప్రభుత్వ పాలన 'నాగరిక్ దేవో భవ' అనే మంత్రంతో ముందుకు సాగుతోందని, ప్రభుత్వ సేవలను మరింత సమర్ధవంతంగా, సున్నితంగా, ప్రజలకు చేరువగా మార్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి భారతీయుని ఆకాంక్షలకు అనుగుణంగా ఆధునిక, అంకితభావం గల శ్రామిక శక్తిని రూపొందించడంలో 'కెపాసిటీ బిల్డింగ్ కమిషన్' - 'మిషన్ కర్మయోగి' కీలక పాత్ర పోషిస్తున్నాయని మోదీ తెలిపారు. అభివృద్ధి చెందిన దేశం కేవలం మౌలిక సదుపాయాలు, సాంకేతికతపైనే కాకుండా, నైపుణ్యం,

నిబద్ధత కలిగిన మానవ వనరులపై ఆధారపడి నిర్మించబడుతుందని అన్నారు.

బైట్ ... ప్రధానమంత్రి ... కర్మయోగీ

**NSD**

**PARLIAMENT TODAY**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజుతో ముగియనున్నాయి. 'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026'ను ఈరోజు రాజ్యసభ ముందుకు వస్తుంది. బిల్లును పరిశీలించి ఆమోదించే అవకాశం ఉంది. ఈ ఏడాది బడ్జెట్ సమావేశాలు మొదటి విడత జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకు కొనసాగింది. అనంతరం, రెండో విడత సమావేశాలు గత నెల 8వ తేదీన ప్రారంభమయ్యాయి. ఈరోజుతో ఈ సమావేశాలు పూర్తి కానున్నాయి.

**NSD**

**LS - PREPAID METER**

విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు వినియోగదారులందరికీ తప్పనిసరి కాదని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ స్పష్టం చేశారు. ఈరోజు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి... ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటు అనేది వినియోగదారుల ఇష్టమని, ఎవరినీ బలవంతం చేయడం లేదని ఇది ఐచ్ఛికమని తెలిపారు. వినియోగదారులు ఈ మీటర్లను ఎంచుకుంటే అటు ప్రజలకు, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలకు, విద్యుత్ సరఫరా సంస్థలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాలు దాదాపు 7 లక్షల కోట్ల రూపాయలకు చేరుకున్నాయని, సరైన బిల్లుల వసూలు కోసం ఈ విధానాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

**BYTE - MANOHAR LAL**

**NSD**

**WB – NOTIFICATION**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశకు సంబంధించిన నోటిఫికేషన్ ఈరోజు విడుదలవుతుంది. ఈ దశలో భాగంగా 142 నియోజకవర్గాలకు ఏప్రిల్ 29న పోలింగ్

జరుగుతుంది. నోటిఫికేషన్ విడుదలతో పాటు నామినేషన్ల దాఖలు ప్రక్రియ కూడా ఈరోజు నుండే ప్రారంభమవుతుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఏప్రిల్ 9 వరకు సమర్పించవచ్చు. మరుసటి రోజే నామినేష్లను పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహారణకు ఏప్రిల్ 13 చివరి తేదీ. మరోవైపు, మొదటి దశ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోంది. మొదటి దశకు నామినేషన్లు సమర్పించడానికి ఏప్రిల్ 6 వరకు గడువు ఉంది. మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 23న జరుగుతుంది.

**NSD**

**AMIT SHAH – KOLKATA**

కేంద్ర హోం మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు అమిత్ షా ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నిన్న రాత్రి కోల్‌కతా చేరుకున్నారు. ఈ ఉదయం భవానీపూర్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. అనంతరం హజ్రా మోర్ నుండి సర్వే బిల్డింగ్ వరకు నిర్వహించే భారీ రోడ్ షోలో కూడా అమిత్ షా పాల్గొంటారు.

**NSD**

**KERALAM – ELECTIONS**

కేరళ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ సమీపిస్తుండడంతో ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. మరో వారం రోజుల్లో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, ఓటర్లను ఆకట్టుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నాయి. NDA తరఫున ప్రచారం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎల్లుండి తిరువనంతపురం, తిరువల్లాల్లో పర్యటిస్తారు. UDF అభ్యర్థులకు మద్దతుగా కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ఈరోజు తిరువనంతపురం, కొల్లంలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఇక LDF తరఫున సీపీఐ జాతీయ కార్యదర్శి డి. రాజా నిన్న ఇడుక్కిలోని పూప్పారలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు.

**NSD**

**DEFENCE EXPORTS-DATA**

2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతులు 38 వేల 424 కోట్ల రూపాయల ఆల్-టైమ్

గరిష్ట స్థాయికి చేరుకున్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలో నమోదైన 23 వేల 622 కోట్ల రూపాయలతో పోలిస్తే ఇది 62.66 శాతం వృద్ధిని సాధించిందని తెలిపింది. ఈ ఎగుమతుల్లో ప్రభుత్వ రంగ రక్షణ సంస్థలు 54.84 శాతం, ప్రైవేట్ రంగం 45.16 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థల ఎగుమతులు గత ఏడాదితో పోలిస్తే 151 శాతం పెరగగా, ప్రైవేట్ సంస్థలు 14 శాతం వృద్ధిని నమోదు చేశాయి. భారతీయ రక్షణ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న ఆదరణను ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ రక్షణ పరికరాల తయారీలో ప్రపంచ హబ్‌గా మారుతోందని రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు.

**NSD**

**TRUMP – ADDRESS**

ఇరాన్‌లో అమెరికా దళాల లక్ష్యాలు దాదాపు పూర్తయ్యాయని, త్వరలోనే అక్కడ తమ పని ముగుస్తుందని వైట్ హౌజ్ నుంచి టెలివిజన్ ద్వారా చేసిన ప్రసంగంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' విజయవంతంగా కొనసాగుతోందని, అమెరికా మునుపెన్నడూ లేని విధంగా భారీ విజయాలను సాధిస్తోందని పేర్కొన్నారు. ఇరాన్ దురాక్రమణ, అణు బెదిరింపుల నుండి అమెరికన్లకు త్వరలోనే విముక్తి లభిస్తుందని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు. ఈ యుద్ధం ముగిసిన తర్వాత అమెరికా మరింత సురక్షితంగా, బలంగా, సంపన్నంగా మారుతుందని ట్రంప్ హామీ ఇచ్చారు. హర్మూజ్ జలసంధి నుంచి వచ్చే చమురుపై అమెరికా ఆధారపడటం లేదని.. భవిష్యత్తులో కూడా దాని అవసరం ఉండదన్నారు. దీనిపై ఆధారపడిన దేశాలే.. ధైర్యాన్ని కూడగట్టుకొని జలసంధిని చూసుకోవాలన్నారు.

**NSD**

**REV.GOVT PETROCHEMICAL CUSTOMS DUTY**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, చమురు సరఫరాలో తలెత్తిన అంతరాయాలను దృష్టిలో ఉంచుకుని, పెట్రో కెమికల్ ఉత్పత్తులపై 2026 జూన్ 30 వరకు పూర్తి కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేశీయ పరిశ్రమలకు అవసరమైన ముడి

చమురు అందుబాటులో ఉండేలా చూసేందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ చర్యను చేపట్టింది. ఈ నిర్ణయం వల్ల ప్లాస్టిక్, ప్యాకేజింగ్, టెక్స్ టైల్స్, ఫార్మాస్యూటికల్స్, కెమికల్స్, ఆటోమొబైల్ రంగాలకు ఉత్పత్తి ఖర్చులు తగ్గి ప్రయోజనం చేకూరుతుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది తుది వినియోగదారులపై ధరల భారాన్ని తగ్గించడమే కాకుండా దేశంలో సరఫరా స్థిరత్వాన్ని కాపాడుతుందని ఆర్థిక శాఖ పేర్కొంది.

**NSD**

**PM - BIRLA SHAH- HANUMAN JAYANTI**

హనుమాన్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హనుమంతుడు భక్తి, శక్తి, అంకితభావానికి చిహ్నమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. ఈ పవిత్ర పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని, అందరికీ జ్ఞానాన్ని, బలాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ... అచంచలమైన సంకల్పం ఉంటే ఎంతటి అడ్డంకులనైనా అధిగమించవచ్చని ఆంజనేయుడు మనకు నేర్పుతాడని అన్నారు. హోంమంత్రి అమిత్ షా కూడా హనుమంతుడిని శ్రీరామచంద్రుని పరమ భక్తుడిగా, సేవా భావానికి నిదర్శనంగా అభివర్ణించారు. ప్రజలందరి కష్టాలు తొలగి, సుఖశాంతులతో వర్ధిల్లాలని హోం మంత్రి ప్రార్థించారు.

**NSD**

**DAY IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. నిన్న లక్నోలోని ఏకానా స్టేడియంలో జరిగిన ఐదవ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు లక్నో సూపర్ జెయింట్స్ పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో 141 పరుగులకే ఆలౌట్ అయ్యింది. అనంతరం 142 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ 17.1 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది.

**NSD**

**REV. MEA- RUSSIA**

రష్యా మొదటి ఉప ప్రధానమంత్రి డెనిస్ మంతురోవ్ ఈ ఉదయం న్యూఢిల్లీ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌లతో సమావేశం అవుతారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**IMD- WEATHER**

ఈరోజు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్‌లో రాష్ట్రాల్లో ఉరుములతో కూడిన వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. లడఖ్, జమ్మూ కాశ్మీర్ ప్రాంతాల్లో రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఢిల్లీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, కేరళ, కర్ణాటక, విదర్భ ప్రాంతాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

**NSD**

**BISHAL DP-I 02-04-2026**

**PM-KARMYOGI**

Prime Minister Narendra Modi today emphasized that India’s rapidly changing aspirations demand a governance model that is not only efficient but deeply citizen-centric. He said this in a video message while addressing the Karmayogi Sadhana Sapta 2026. He said that governance today is guided by the mantra ‘Nagrik Devo Bhava’, with a clear focus on making public service more capable, sensitive, and citizen-centric. Mr Modi noted that the Capacity Building Commission and Mission Karmayogi are key to creating a modern, dedicated, and responsive workforce aligned with the aspirations of every Indian. He added that a developed India will be built not just on infrastructure and technology, but on a skilled and committed human resource. The Prime Minister highlighted that improving Ease of living and quality of life should be the primary focus of governance.

**S/B- PM MODI**

**PRIYA/1058**

**BISHAL:: KAMINI DPP 02.04.2026**

**LS - PREPAID METER**

Union Power Minister Manohar Lal has clarified that prepaid electric smart meters are not compulsory for all consumers. Replying to supplementaries during Question Hour in Lok Sabha today, Mr Lal said that if consumers choose to switch to prepaid smart meters, it will benefit not only consumers but also the states and the utility companies. He said that several states have installed Smart Prepaid Meters. The Minister also clarified that prepaid electric smart meters are not being imposed forcefully on any consumers, as it is optional. He said that wherever prepaid systems have been implemented, the losses of companies have been eliminated, and they have moved into profit. The Minister informed that currently the losses of power distribution companies have reached to nearly seven lakh crore rupees. He said, prepaid smart meters are being introduced to ensure proper bill collection.

**(Byte - Manohar Lal)**

**<><><>DIPENDRA/ANUPAM/1135**

**SHUKLA::SUMIT MP-I 02.04.2026**

**AMIT SHAH - KOLKATA**

Union Home Minister and senior BJP leader Amit Shah arrived in Kolkata last night to participate in the election related programs of his party. This morning, he will accompany opposition Leader Suvendu Adhikari during filing of his nomination from the Bhabanipur constituency. He will join a roadshow from Hazra More to the Survey Building.

**SANDIPON DASGUPTA,KOLKATA/MAIL/0708**

**BISHAL DP-I 02-04-2026**

**REV.GOVT PETROCHEMICAL CUSTOMS DUTY**

The Government has decided to provide full Customs Duty exemption on critical petrochemical products till 30th June, 2026, in view of the ongoing conflict in West Asia and the consequent disruptions in global supply chains. The Ministry of Finance has said that this measure has been taken as a temporary and targeted relief to ensure continued availability of critical petrochemical inputs for domestic industry. It noted that the step will help reduce cost pressures on downstream sectors and safeguard supply stability in the country. The Ministry has said that the exemption is expected to benefit a wide range of sectors dependent on petrochemical feedstock and

intermediates. These include plastics, packaging, textiles, pharmaceuticals, chemicals, automotive components and other manufacturing segments. The Ministry has added that it will also provide relief to consumers of final products. The Finance ministry, in a statement, noted a total of 40 goods on which the customs duty have been exempted, which include Methanol, Anhydrous ammonia, Toluene, Styrene, Dichloromethane (methylene chloride), and Vinyl chloride monomer among others.

**ANKIT/PRIYA/1027HRS**

**SHUKLA DP-I 02.04.2026**

**REV. MEA- RUSSIA**

First Deputy Prime Minister of **Russia,** Denis Manturov, arrived in New Delhi this morning. The Ministry of External Affairs said that Mr. Manturov is scheduled to meet National Security Advisor Ajit Doval, Finance Minister Nirmala Sitharaman, and External Affairs Minister Dr. S. Jaishankar today.

**<><>ADITYA/0828 HRS**

**SHUKLA DP-I 02.04.2026**

**PM - BIRLA SHAH- HANUMAN JAYANTI**

Prime Minister Narendra Modi, Lok Sabha Speaker Om Birla and Home Minister Amit Shah has extended greetings to the nation on the occasion of Hanuman Jayanti. In a social media post, Mr Modi said Lord Hanuman is a unique symbol of devotion, strength, and unwavering dedication. He added that this auspicious occasion has brought renewed energy and enthusiasm to everyone's life. Mr Modi has conveyed his wishes that the son of the wind, Lord Hanuman, bless everyone with strength, wisdom, and knowledge, so that the nation's strength and prosperity remain intact. Lok Sabha Speaker Om Birla said Lord Hanuman is the unparalleled symbol of strength, devotion, loyalty, and surrender. He added that with valour and wisdom, Lord Hanuman protected righteousness and showed the path of courage and duty. Mr Birla said that Lord Hanuman teaches us that with auspicious and unwavering resolve, even the most insurmountable obstacles can be overcome. Meanwhile, Home Minister Amit Shah described Lord Hanuman as the unparalleled devotee of Lord Shri Ram and a symbol of valour, devotion, and service. He also prayed to Lord Bajrangbali to remove the troubles of all citizens and bless them with happiness, peace, and prosperity.

**ADITYA/0917 HRS**

**SHUKLA::SUMIT MP-I 02.04.2026**

**WB - NOTIFICATION**

The notification for the second phase of assembly elections in West Bengal will be issued today. 142 constituencies will go to polls in this phase on 29th April. Along with this, the process of filing nominations will begin. Candidates may submit their nominations until April 9. The submitted nomination papers will be scrutinized the following day. The last date for withdrawal of candidature is 13th April. Meanwhile, the process of filing nomination papers for the first phase of elections is going on. Nominations can be submitted until April 6. Voting for the first phase will be held on 23rd April.

**SANDIPON DASGUPTA, KOLKATA/MAIL/0646**

**BISHAL DP-I 02-04-2026**

**DEFENCE EXPORTS-DATA**

Defence exports have touched an all-time high of 38 thousand 424 crore rupees in the Financial Year 2025-26, compared to the previous fiscal year's figure of 23 thousand 622 crore rupees. The growth marks a rise of over 14 thousand 802 crore rupees, a 62.66 percent increase. Defence Ministry said that in this achievement the Defence Public Sector Undertakings (DPSUs) and the private sector have contributed 54.84 and 45.16 percent respectively. DPSUs' exports surged by 151 percent compared to the previous year, with private firms showcasing their robust presence by recording an increase of 14 percent. The Ministry said that this sharp rise highlights the increasing global acceptance of Indian made defence products and the sector's growing integration into the international supply chains. Lauding the performance, Defence Minister Rajnath Singh asserted that India is marching ahead towards becoming a global manufacturing hub for defence equipment. He added that under the leadership of Prime Minister Narendra Modi, India is scripting an impressive defence exports success story.

**PRIYA/1127HRS**

**SHUKLA::SUMIT MP-I 02.04.2026**

**KERALAM - ELECTIONS**

Keralam has entered final stage of electioneering for Assembly elections. More from our correspondent:

**[V/C - SMITHY M PALLURUTHY]**

***With just one week left for polling, election campaigning in Keralam has intensified, with all fronts stepping up efforts to woo***

***voters. Candidates are energising their campaigns by bringing in prominent national leaders to their constituencies. For the NDA, Prime Minister and senior BJP leader Narendra Modi will visit Thiruvananthapuram and Thiruvalla on Saturday as part of the campaign. Meanwhile, Congress leader Priyanka Gandhi is scheduled to campaign for UDF candidates in Thiruvananthapuram and Kollam today.In support of the LDF, CPI National Secretary D. Raja attended a public meeting at Pooppara in Idukki yesterday.The arrival of top leaders has added momentum to the campaign, as the state heads into the final phase before polling.***
***Smithy M Palluruthy/Akashvani News/Thiruvananthapuram***
**SMITHY M PALLURUTHY/THIRUVANANTHAPURAM/MAIL/0731**

**SHUKLA MP-II 02.04.2026**
**TRUMP - ADDRESS**

US President Donald Trump has said that American forces will finish the job in Iran soon as core strategic objectives are nearing completion. In a televised address from White House, Trump touted the successes of the US campaign - Operation Epic Fury, saying the US is winning bigger than ever before. In his 20 minute speech, Trump said, every American can look forward to a day when they are finally free from the wickedness of Iranian aggression and the spectre of nuclear blackmail. The President promised that when the war is over, the United States will be safer, stronger, more prosperous and greater than it has ever been before. He also called on allies to build up the courage to secure shipping in the Strait of Hormuz, arguing that the US doesn't need it.

**BIMAL/NET/0717**

**SHUKLA MP-I 02.04.2026**
**IMD- WEATHER**

The India Meteorological Department (IMD) has forecast thunderstorms accompanied with hailstorms over Madhya Pradesh and Maharashtra today. The weather agency has predicted heavy rainfall over Arunachal Pradesh for the day and over Ladakh, Jammu and Kashmir tomorrow. Delhi, Chhattisgarh, Haryana, Chandigarh, Kerala, Mahe, North Interior Karnataka, Punjab, Rajasthan, Uttarakhand and Vidarbha will experience thunderstorms and lightning during the day. IMD has said that Northwest India will witness a gradual rise in maximum temperatures by two to four degree Celsius till Friday. Meanwhile, maximum temperatures will dip

by two to four degree Celsius in Vidarbha, Chhattisgarh, Maharashtra and the eastern part of the country today.

**ADITYA/0729**

**BISHAL DP-II 02.04.2026**

**DAY IPL**

In IPL cricket, Kolkata Knight Riders will take on Sunrisers Hyderabad at Eden Gardens in Kolkata this evening. The match will begin at 7:30 PM Indian Time. Yesterday, Delhi Capitals defeated Lucknow Super Giants by six wickets in the fifth match of the tournament at the Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Stadium in Lucknow. Put in to bat first, Lucknow Super Giants were bowled out for 141, with Abdul Samad top-scoring with 36. Delhi Capitals pacers Lungi Ngidi and T. Natarajan picked up three wickets each. In reply, Delhi Capitals chased down the target in 17.1 overs for the loss of four wickets, riding on Sameer Rizvi's unbeaten 70. Rizvi was named Player of the Match for his match-winning innings.

**SHAILESH/NET/1100 HRS**